## క్లుప్తంగా

### కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించాలి



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు మహేష్ అన్నారు. కోటగల్లి జూనియర్ కళాశాలలో మంగళవారం సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా 15వ మహాసభలు సెప్టెంబర్ 5న నిజామాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు విశాల్, గణేష్, దీపిక, మహేష్, ఆజాద్, శైలజ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పోడు పట్టాల కోసం ధర్నా



ధర్పల్లి: పోడు భూముల పట్టాలని పంపిణీ చేయాలని మండలంలోని బేలియా తండాకు చెందిన గిరిజనులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ధర్పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు ధర్నాను చేపట్టారు. సమస్య మా పరిధిలో లేదని, అటవీశాఖ అధికారులను కలవాలని రెవెన్యూ అధికారులు వారికి నచ్చ చెప్పడంతో గిరిజనలు అక్కడి నుంచి వెనుదిరిగి పోయారు.

### ‘ఆలయాల పరిరక్షణకు మద్దతు’

నిజామాబాద్ సిటీ: జిల్లాలో ఆలయాల ఆస్తులు, మాన్యాలు కాపాడుటకు కృషి చేస్తున్న హిందూ దేవాలయ పరిరక్షణ సమితికి నాందేవ్‌వాడ విఠలేశ్వర మందిరం యువత పూర్తిగా మద్దతు తెలుపుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు వారు మంగళవారం ప్రతిజ్ఞ చేసినట్లు హిందూ దేవాలయ పరిరక్షణ సమితి పటేల్ ప్రసాద్ తెలిపారు.

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగరంలోని వినాయక్‌నగర్ న్యూహౌసింగ్‌బోర్డు కాలనీలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పాంగ్రా శాఖను మంగళవారం బ్యాంక్ చైర్మన్ వై శోభ ప్రారంభించారు. శోభ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 18జిల్లాల్లో 428 శాఖలు ఉండగా, నిజామాబాద్ జిల్లాలో 57 శాఖలు ఉన్నాయని తెలిపారు. రైతులు పంట రుణాలను సకాలంలో రెన్యూవల్ చేసుకుని వడ్డీరాయితీ పొందాలని సూచించారు. సిబ్బంది నవీన్‌కుమార్, ఉమారాణి, శివసదన్, దీప్తి, నాగరాజు, సుదర్శన్ పాల్గొన్నారు.

### సదస్సును జయప్రదం చేయాలి




ఖలీల్‌వాడి: సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కెఎం ఆధ్వర్యంలో బుధవారం టీఎన్జీవోఎస్ భవన్‌లో నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య పేర్కొన్నారు. మంగళవారం అర్సపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. నాయక్ వాడి నర్సయ్య, సాయిలు, రమేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి చేయూత



సుభాష్‌నగర్: నగరంలోని వడ్డెర కాలనీలో బీజేపీ కార్యకర్త ఆలకుంట నవీన్ ఇటీవల మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ రూ.25వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. నాయకులు పుట్ట వీరేందర్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, మహేష్, శివాజీ, గట్ల గంగాధర్, కార్పొరేటర్ మాస్టర్ శంకర్ ఉన్నారు.

# ఘనంగా క్రీడా దినోత్సవం



ధర్పల్లిలో ధ్యాన్ చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న, విద్యార్థులు, ఉపాధ్యాయులు



నగరంలో క్రీడాకారులను సన్మానిస్తున్న రోటరీ జేమ్స్ సభ్యులు

నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్ సిటీ: నగరంలో రోటరీ క్లబ్ జేమ్స్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని వివిధ క్రీడా అంశాలలో జాతీయస్థాయిలో పాల్గొన్న క్రీడాకారులను రాష్ట్ర సైక్లింగ్ సంఘం కార్యదర్శి దత్తాత్రేయ సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు విద్యతో పాటు క్రీడలపై కూడా మక్కువ పెంచుకోవాలని తద్వారా ఆరోగ్యం, తెలంగాణ రాష్ట్ర పేరు ప్రతిష్టలు పెంపొందించాలన్నారు. క్లబ్ అధ్యక్షుడు భూలోకం విజయకాంతరావు, కార్యదర్శి బంగారి వీర బ్రహ్మం, కోశాధికారి అనంత్ కొలకరిని, సభ్యులు రంజిత్ సింగ్ ఠాగూర్ ,సూర్య ప్రకాష్, దండు గోవర్ధన్, నరసింహారావు, చంద్రోశేఖర్, ముక్క శ్రీనివాస్ ,గౌరీ శంకర్ ,సంపత్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధర్పల్లి: మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాకీ క్రీడాకారుడు, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పండుగలపై అవగాహన





చక్రవర్తి పాఠశాలలో రాఖీలు కడుతున్న విద్యార్థినులు.. ఓనమ్ పండుగ నిర్వహిస్తున్న టీచర్లు

జక్రాన్‌పల్లి/డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని చక్రవర్తి విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వివిధ పండుగల విశిష్టతపై ఉపాధ్యాయులు అవగాహ న కల్పించారు. ఈసందర్భంగా తెలుగు భాషాదినోత్సవం, ఓనమ్ పండుగ, రాఖీ పౌర్ణమి పండుగల ను నిర్వహించారు. మండలంలోని ఆయా పాఠశాలల్లో, కలిగోట్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. డిచ్‌పల్లిలోని తిరుమల కళాశాలలో విద్యార్థులు ఓనం పండుగను ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి, కరస్పాండెంట్ పద్మావతిరెడ్డి వేడుకలను మంగళవారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ ప్రతిభ, శుభవాణి, విద్యార్థులుపాల్గొన్నారు.



కలిగోట్ గ్రామంలో..



డిచ్‌పల్లి మండలంలోని తిరుమల కళాశాలలో..

## గడపగడపకు కాంగ్రెస్



డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వివిద కుల సంఘాల సభ్యులు, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను, బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్స్ శేఖర్‌గౌడ్, వాసు, ధర్మాగౌడ్, పార్టీ నాయకులు హబీబ్, నరేష్, రాజేంద్రప్రసాద్, సాయరెడ్డి, డాక్టర్ జహూర్, సురేందర్‌రెడ్డి, వినోద్, రమణ, పీర్‌సింగ్, రాజేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీల సంఖ్యను తగ్గించడం సరికాదు



వినతిపత్రం అందజేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

ఖలీల్‌వాడి: రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీల సంఖ్యను తగ్గించడం సరికాదని డీవైఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట వారు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం సమర్పించారు. జిల్లా కార్యదర్శి పెద్దిసూరి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30వేల వరకు ప్రభుత్వ ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉండగా, కేవలం 5000 ఖాళీలకు నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదన్నారు. తక్షణమే అన్ని పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నాయకులు ఆశీర్వాదం, సాయినాథ్, నవీన్, మహేష్, దుర్గ, ఆశ, వినయ్ పాల్గొన్నారు.

## అలరిస్తున్న జాతీయ చేనేత సిల్క్ ఎక్స్‌పో



నిజామాబాద్ సిటీ: నగరంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘంలో కొనసాగుతున్న జాతీయ చేనేత సిల్క్ ఎక్స్‌పో పలువురిని అలరిస్తోంది. రెండువారాల క్రితం ఏర్పాటు చేసిన జాతీయ చేనేత సిల్క్ ఎక్స్‌పో సెప్టెంబర్ 2వరకు కొనసాగనుంది. ఇందులో గద్వాల్, బెనారస్, వెంకగిరి పట్టుచీరలు, భాగల్‌పూర్ శారీస్, పోచంపల్లి శారీస్ డ్రస్ మెటీరియల్స్, టాప్స్, చెందేరి సిల్క్ శారీస్, కాంత వర్క్ బుటా శారీస్, ఉప్పాడ పట్టు శారీస్, గద్వాల్, నారాయణపేట, మాధవరం కాటన్, కళంకరి శారీస్, జైపూర్ బెడ్‌షీట్స్, టవల్స్, లుంగీలు, మంగళగిరి కాటన్, ఒక గ్రాము జ్యులయరీ, హైదరాబాద్ పెరల్స్ ఐటమ్స్ ప్రదర్శనకు పెట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

నిజామాబాద్‌నాగారం: నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా పంపిణీ చేశారు. మాజీ మేయర్ ఆకుల సుజాత, బీఆర్ఎస్ నాయకులు సుజిత్ సింగ్‌ఠాకూర్, సూదం రవి చందర్, సత్య ప్రకాశ్, సాయిలు, సిర్ప రాజు, దారం సాయిలు, ధర్మపూరి, పంచారెడ్డి సూరి, బంటు బలరాం, శివ చరణ్, రాజేంద్ర ప్రసాద్ ఉన్నారు.

సిరికొండ: రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నగరంలోని తన నివాసంలో మంగళవారం సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులనుఅందజేశారు. సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ సుమన్, కిరణ్, సన్నీ తదితరులు ఉన్నారు.

## వైభవంగా మహా చండీహోమం



నిజామాబాద్ సిటీ: నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ మంగళవారం తన నివాసంలో నిర్వహించిన మహా చండీహోమం వైభవంగా జరిగింది. వేద పండితుడు సుభాష్ శర్మ బృందం వేదమంత్రోచ్ఛరణలతో మహా చండీహోమం నిర్వహించారు. పూర్ణాహుతి ముగిసిన మరుక్షణమే యాగశాలపై వర్షం కురవడంతో హోమం సంపూర్ణం అయినట్లు పండితుడు సుభాష్ శర్మ పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి, తాహెర్, నగేష్‌రెడ్డి, అంతిరెడ్డి రాజరెడ్డి, ముప్పాగంగారెడ్డి, వినయ్‌రెడ్డి, ధర్మపురి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శం



యువకులకు బీఆర్ఎస్ కండువా కప్పుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్: సీఎం కేసీఆర్ పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, దేశానికి తెలంగాణను ఆదర్శంగా నిలిపారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. వేల్పూర్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముప్కాల్, ఏర్గట్ల మండలాలకు చెందిన పలువురు నాయకులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే వివిధ గ్రామాలలో కుల సంఘాల నిర్మాణానికి మంజూరైన సుమారు రూ. 1కోటి 8లక్షల నిధుల మంజూరు ఉత్తర్వులను సంఘాల ప్రతినిధులకు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో వస్తున్న కాంగ్రెస్, బీజేపీలతో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ఓటరుగా నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్‌కుమార్

ఆర్మూర్‌టౌన్: 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని ఆర్డీవో వినోద్‌కుమార్ అన్నారు. పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ వారి సహకారంతో విద్యార్థులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కును ప్రతిఒక్కరు వినియోగించుకోవాలన్నారు. సెప్టెంబర్ 2వ, 3వ తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ క్రీడా జీవితంలో సాధించిన విజయాల గురించి వివరించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేశారు. తహసీల్దార్ శ్రీకాంత్, ఎంఈవో రాజగంగారాం, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కాంత్‌రావు, ఆర్ఐ అశోక్‌సింగ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక

వర్ని: మోస్రా మండల భారతీయ జనతా పార్టీ యువమోర్చా నూతన కమిటీని మంగళవారం మండల బీజేపీ అధ్యక్షుడు స్వామిగౌడ్ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గాండ్ల సుధాకర్, ఉపాధ్యక్షులుగా వినోద్ యాదవ్, కార్యదర్శిగా శ్రీకాంత్, కోశాధికారిగా బండి ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్‌గా బోపురం అనిల్, కార్యవర్గ సభ్యులుగా సతీష్, శివరాత్రి అశోక్ ఎన్నికయ్యారు. నాయకులు శ్రీకాంత్, సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

### కంచె.. కొన్ని రోజులకేనా?



బాల్కొండ: ముప్కాల్ మండలం కొత్తపల్లిలో రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్లకు ట్రాన్స్‌కో అధికారులు ఏర్పాటు చేసిన కంచెలు కొన్ని రోజులకే ధ్వంసమయ్యాయి. ట్రాన్స్‌ఫార్మర్లు కంచె లేకుండా ప్రమాదకరంగా ఉండటంతో ఈనెల 23న సాక్షి దినపత్రికలో వార్తా కథనం ప్రచురితమైంది. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి, ట్రీగార్డ్స్‌కు వినియోగించే ప్లాస్టిక్ తీగతో రెండు ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేశారు. కానీ రెండు రోజులకే ఓ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కంచె ధ్వంసమైంది. ఇనుప కంచె ఏర్పాటు చేయాల్సిన చోట ప్లాస్టిక్ తీగతో కంచె ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సమాజ సేవలో భాగమవ్వాలి

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**




మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్‌నాగారం: ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగమవ్వాలి ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. నగరంలోని ఇందూరు యువత స్వచ్ఛంద సేవాసంస్థ కార్యాలయాన్ని మంగళవారం ఆమె, ఎమ్మెల్యేలు బిగాల గణేశ్‌గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. 13 సంవత్సరాలుగా సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శమన్నారు. అనాథ శవాల అంత్యక్రియలకు సంబంధించి ఎలక్ట్రికల్ మిషన్‌ను అందజేస్తామని, కోవెల ఆశ్రమం ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా మాట్లాడుతూ.. మానవత్వంతో చేస్తున్న సేవా కార్యక్రమాలకి సహకారం తప్పక అందిస్తామన్నారు. మేయర్ నీతూకిరణ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, సంస్థ ప్రతినిధులు చిట్టిమిల హరిప్రసాద్, గంగాధర్, సుభాష్ పద్మ, వినయ్ కుమార్, సంజీవ్‌రావ్, జగన్మోహన్, బాలకిషన్, పుష్పవతి, స్వర్ణ సమత, సుజాతరెడ్డి, గోదాదేవి, రాజేశ్వరి సాయితే పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ కవితకు వినతుల వెల్లువ**

మోపాల్/తెయూ(డిచ్‌పల్లి): నగర శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్‌హాల్లో మెగా జాబ్‌మేళాకు విచ్చేసిన ఎమ్మెల్సీ కవితకు మంగళవారం పలువురు వినతిపత్రాలు అందజేశారు. నిజామాబాద్ గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్‌లో సభ్యులకు గతంలో మంజూరు చేసిన ఇళ్లస్థలాలు అప్పగించలేదని, వెంటనే స్థలాలు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. అంగన్‌వాడీల రిటైర్మెంట్ వయస్సును పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు కోరారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లల్లో వికలాంగులకు ఐదుశాతం కేటాయించాలని తెలంగాణ వికలాంగుల వేదిక ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను కలిసి వినతిపత్రం అందజేశారు. ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలని తెలంగాణ యూనివర్సిటీ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీనిచ్చారు.

## క్రీడారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం



నిరసన తెలుపుతున్న సయ్యద్‌ఖైసర్, క్రీడాకారులు

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వంక్రీడా రంగాన్ని పూర్తిగా నిర్మిస్తుందని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సయ్యద్‌ఖైసర్ ఆరోపించారు. ఈమేరకు మంగళవారం కలెక్టరేట్ క్రీడామైదానంలో ఆయన క్రీడాకారులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఉన్న మినీ క్రీడా మైదానాన్ని తొలగించడానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మంత్రి కుట్రలు పన్నారని పేర్కొన్నారు. స్టేడియాన్ని త్వరలోనే ద్వారకాబజార్ ఎకరంన్నర స్థలంలో నిర్మించడానికి భూమిపూజ చేయనున్నట్లు తెలిసిందన్నారు. క్రీడాకారులకు ఉపయోగపడేలా స్టేడియాన్ని నిర్మించాలని లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు. క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

### పశువులకు టీకాలు



జక్రాన్‌పల్లి: మండలంలోని మాదాపూర్‌లో మంగళవారం పశువైద్య సిబ్బంది గేదెలకు గాలికుంటు టీకాలు వేశారు. సర్పంచ్ లింగన్న, వైద్య సిబ్బంది శిరీషా తదితరులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న ఏఎన్ఎంల సమ్మె




సుభాష్‌నగర్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నగరంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మె మంగళవారం 13వ రోజు కొనసాగింది. ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే స్పందించి ఏఎన్ఎంల సమస్యను పరిష్కరించాలని, లేకుంటే పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు.నాయకులు, ఏఎన్ఎంలు హన్మండ్లు, వసంత, కళావతి, జమున, రమాదేవి, బుధమ్మ, సుజాత, జ్యోతి, భాగ్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

**బంగారం ధరలు (10గ్రాములు)**

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 61,000 | వెండి (కిలో) | 78,000 |
| 22 క్యారెట్స్ | 56,240 | | |

– నిజామాబాద్ బిజినెస్

**మాంసం ధరలు (రూ.)**

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్స్‌డ్ | 180 |
| | | లైవ్ | 160 |
| స్కిన్‌లెస్ | 240 | మటన్ | 750 |

**కూరగాయల ధరలు (రూ.)**

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 15 | 30 | గాజరుగడ్డ | 40 | 60 |
| బెండకాయ | 20 | 40 | పచ్చిమిర్చి | 30 | 50 |
| బీరకాయ | 30 | 50 | దోసకాయ | 15 | 30 |
| దొండకాయ | 25 | 40 | ఆలుగడ్డ | 20 | 40 |
| జిల్లేనుకాయ | 50 | 70 | గోబిగడ్డ | 18 | 30 |
| కాకరకాయ | 30 | 50 | గోబిపువ్వు | 20 | 40 |
| వంకాయ | 40 | 60 | బీట్‌రూట్ | 35 | 50 |
| పాలకూర | 30 | 50 | కరివేపాకు | 40 | 60 |
| మెంతికూర | 40 | 60 | చామగడ్డ | 30 | 50 |
| కొత్తిమీర | 10 | 20 | గోరుచిక్కుడు | 40 | 60 |
| పుదీనా | 40 | 60 | చిక్కుడుకాయ | 30 | 50 |
| క్యాప్సికం | 50 | 70 | | | |

– సుభాష్‌నగర్

**వెండితెర** తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

స్క్రీన్-1 జైలర్(తెలుగు) 10.20, 10.30(రాత్రి)
గాండీవధారి అర్జున(తెలుగు)-1.30,7.30
బాయ్స్ హాస్టల్(తెలుగు)-4.30
స్క్రీన్-2 బాయ్స్ హాస్టల్(తెలుగు)-10.15
జైలర్(తెలుగు)-1.05,4.25,7.35
గాదర్-2(హిందీ)- 10.45
స్క్రీన్-3 బెదురులంక(తెలుగు)-10.40,4.30
బాయ్స్ హాస్టల్(తెలుగు)-1.40,7.20,10.30

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

స్క్రీన్-1 కోక్(తెలుగు)- 12.10
గాండీవధారి అర్జున(తెలుగు)-3.40,10.10
జైలర్(తెలుగు)-6.45
స్క్రీన్-2 జైలర్(తెలుగు)- 12.00 10.00
గాదర్-2(హిందీ)-3.25
డ్రీమ్‌గర్ల్(హిందీ)-7.00
స్క్రీన్-3 గాండీవధారి అర్జున(తెలుగు)-9.50
డ్రీమ్ గర్ల్-2(హిందీ)-12.50
కోక్(తెలుగు)-3.50, 10.20
స్క్రీన్-4 డ్రీమ్ గర్ల్-2(హిందీ)-12.00,10.30
బాయ్స్ హాస్టల్(తెలుగు)- 1.25
అఖల(హిందీ)-4.30
బెదురులంక-2012(తెలుగు)- 7.20
బెదురులంక-2012(తెలుగు)-1.20 7.20

దేవి గాండీవధారి అర్జున(తెలుగు)
నటరాజ్ బెదురులంక(తెలుగు)
లలితామహల్ కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)
విజయ్ జైలర్(తెలుగు)